**Publication:** Namaste Telangana
**Date:** 03/08/2016
**Edition:** Hyderabad
**Page No:** 13
**Headline:** Quiz competitions that unlocks performance

# ప్రతిభను వెలికితీసే క్విజ్‌పోటీలు

బేగంబజార్, ఆగస్టు 2:క్విజ్ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరక్టర్ ప్రొఫెసర్ డీఎన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ ఆధ్వర్యంలో టీసీఎస్ ఐటీ విజ్ -2016 క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నగరంలోని 77 పాఠశాలలకు చెందిన 900మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు సయ్యద్ ఎండీ హష్మీ, హుస్సేన్ అహ్మద్‌లు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ముంబాయిలో జరిగే జాతీయ ఫైనల్స్‌లో పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీసీఎస్ రీజినల్ హెడ్ వి. రాజన్, ప్రముఖ వ్యాఖ్యాత గిరి పిక్‌బ్రెయిన్ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు